# నవభూమి

## తెలంగాణ అనుబంధం

05 ఏప్రిల్,2025 శనివారం పేజిలు:4

www.epaper.navabhoomi.in




## కంచ గచ్చిబౌలి భూముల వివాదంతో

# అప్రమత్తమైన ప్రభుత్వం



**హైదరాబాద్ -నవభూమి ప్రతినిధి, ఏప్రిల్ 4:** కంచ గచ్చిబౌలి భూముల వివాదం తో ప్రభుత్వం అప్రమత్తమైంది. హెచ్‌సీయూ వివాదానికి చెక్ పెట్టేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. దీనిపై శుక్రవారం సచివాలయంలో మంత్రుల కమిటీ సభ్యులు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తో సీఎస్ శాంతికుమారి భేటీ అయ్యారు. ఇప్పటికే ముగ్గురు మంత్రులతో ప్రభుత్వం కమిటీ ఏర్పాటు చేసింది. కమిటీలో భట్టి విక్రమార్క, దుద్దిళ్ల శ్రీధర్ బాబు , పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు. కోర్టు తీర్పులను పరిగణలోకి తీసుకుంటామని ఇప్పటికే ప్రభుత్వం ప్రకటన చేసిన విషయం తెలిసిందే. సీఎస్ ,రెవెన్యూ ,జీహెచ్ఎంసీ ,అటవీ,హెచ్ఎండీఏ ఇతర ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం భట్టి సమావేశం అయ్యారు. ఒకటి రెండు రోజుల్లో విద్యార్థి సంఘాలు, పౌర సంఘాలు, పర్యావరణ వేత్తలతో మంత్రుల కమిటీ సమావేశం కానుంది. ఈ నెల 16 వరకు నివేదిక ఇవ్వాలని సీఎస్‌ను సుప్రీంకోర్టు ఆదేశించింది. దీంతో నివేదిక తయారీపై సీఎస్ ఫోకస్ పెట్టారు. కంచ గచ్చిబౌలిలో ఎకో పార్క్ ఏర్పాటుకు ప్రభుత్వ ఆలోచన చేస్తోంది

**భట్టి విక్రమార్కతో సీఎస్ సమావేశం..**

కంచ గచ్చిబౌలి భూముల వివాదంకు చెక్ పెట్టడంపై సర్కార్ దృష్టి సారించింది. ఈ క్రమంలోమ శుక్రవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో సీఎస్ శాంతి కుమారి, అటవీ,రెవెన్యూ, హెచ్ఎండిఏ సమావేశమయ్యారు. ఈ భేటీలో ప్రధానంగా కంచ గచ్చిబౌలి భూముల వివాదం భవిష్యత్ కార్యాచరణపై చర్చలు జరుపుతున్నారు. శనివారం నుంచి మంత్రుల కమిటీ జేఏసీలతో సంప్రదింపులు జరుపనుంది. ఈనెల 16 లోపు పూర్తి నివేదిక ఇవ్వాలని సీఎస్‌ను సుప్రీం కోర్టు కోరిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో నివేదిక కోసం సీఎస్ కసరత్తు మొదలుపెట్టారు. కాగా కంచ గచ్చిబౌలి భూముల విషయంలో తమ ఆదేశాలు అమలు చేయకపోతే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వ్యక్తిగతంగా బాధ్యులవుతారని, జైలుకు వెళతారని సుప్రీం కోర్టు తీవ్రంగా వ్యాఖ్యానించింది. అక్కడే చెరువు సమీపంలో తాత్కాలికంగా నిర్మించే జైలుకు వెళ్లాల్సి ఉంటుందని, దానినే కోరుకుంటే తాము చేసేదేమీ ఉండదని, ఎవరూ సహాయం చేయలేరని హెచ్చరించింది. ఇది తీవ్రమైన అంశమని, చట్టాన్ని మీ చేతుల్లోకి తీసుకోవద్దని హెచ్చరించింది. ప్రజా ప్రతినిధుల అనర్హత పిటిషన్లను విచారించడానికి సంసిద్ధమవుతున్న జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జి మాసిహ్ ధర్మాసనం దృష్టికి కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారాన్ని అమికస్ క్యూరీ, న్యాయవాది పరమేశ్వర్ గురువారం ఉదయం తీసుకెళ్లారు. దీనిని సుమోటోగా తీసుకుని అత్యవసరంగా విచారించాలని ప్రత్యేకంగా అభ్యర్థించారు. దానిని పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం.. వివాదాస్పద స్థలానికి స్వయంగా వెళ్లి.. పరిశీలించి.. మధ్యాహ్నం మూడున్నర గంటల్లోపు మధ్యంతర నివేదిక సమర్పించాలని హైకోర్టు రిజిస్ట్రార్ (జ్యుడీషియల్)ను ఆదేశించింది. అయితే, కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరుగుతోందని సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. దాంతో, హైకోర్టు విచారణపై తాము ఎలాంటి స్టే ఇవ్వడం లేదని స్పష్టం చేసిన ధర్మాసనం.. నివేదిక వచ్చిన తర్వాత దాని గురించి ఆలోచిద్దామంటూ బదులిచ్చింది. గడువులోపు నివేదిక అందడంతో గురువారం మధ్యాహ్నం విచారణ చేపట్టింది. తెలంగాణ ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది గౌరవ్ అగర్వాల్ వాదనలు వినిపించారు. "కంచ గచ్చిబౌలిలో పనులు జరుగుతున్న ప్రాంతం అటవీ శాఖ పరిధిలో లేదు. 30 ఏళ్లుగా ఆ భూమి వివాదంలోనే ఉంది. పిటిషనర్లు గూగుల్ చిత్రాల ఆధారంగా ఆరోపణలు చేస్తున్నారు. అది పారిశ్రామిక ప్రాంతం" అని నివేదించారు. ఆయన వాదనలతో విభేదించిన ధర్మాసనం.. అది అటవీ ప్రాంతమా? కాదా? అన్నది కాదని, అక్కడ చెట్ల నరికివేతకు అనుమతి తీసుకున్నారా? అని ప్రశ్నించింది. "హైకోర్టు రిజిస్ట్రార్ నివేదికలో తీవ్ర ఆందోళన కలిగించే విషయాలున్నాయి. భారీ ఎత్తున చెట్ల నరికివేత జరిగినట్టు, భారీ యంత్రాలను ఉపయోగించినట్టు తెలుస్తోంది. ఆ విధ్వంస కాండతో అక్కడి నెమళ్లు, జింకలు వేరే ప్రాంతానికి పారిపోయినట్టు చూపించే చిత్రాలను రిజిస్ట్రార్ తన నివేదికలో పొందుపరిచారు. అక్కడ ఒక చెరువు కూడా ఉన్నట్టుంది. రిజిస్ట్రార్ నివేదిక, చిత్రాల ప్రాథమిక పరిశీలన తర్వాత అక్కడ అడవి జంతువులు నివసించేందుకు అనువుగా ఉన్నట్టు అర్థమవుతోంది. అయినా.. అటవీ భూములను గుర్తించడానికి చట్టబద్ధమైన కమిటీని ఏర్పాటు చేయని పక్షంలో ఆయా రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు బాధ్యత వహించాల్సి ఉంటుందని న్యాయస్థానం మార్చి 4వ తేదీనే తన ఉత్తర్వుల్లో పేర్కొంది. అందుకనుగుణంగా తెలంగాణలోనూ అటవీ భూమి కోసం మార్చి 15న కమిటీని ఏర్పాటు చేసినట్టు తెలుస్తోంది. అక్కడింకా అటవీ భూములను గుర్తించే చట్టబద్ధమైన కసరత్తు ప్రారంభం కాకుండానే చెట్లను నరికివేయడంలో ఆంతర్యమేమిటి?" అంటూ జస్టిస్ బీఆర్ గవాయ్ ఆందోళన వ్యక్తం చేశారు. రెండు, మూడు రోజుల్లోనే వందెకరాల్లో చెట్ల నరికివేత ఎంతో తీవ్రమైన అంశమని వ్యాఖ్యానించారు. ఎవరు ఎంతటి స్థాయిలో ఉన్నా.. చట్టానికి అతీతులు కాదని వ్యాఖ్యానించారు. సుమోటోగా కేసు నమోదు చేయాలని ఆదేశించింది. ఆ మేరకు పిటిషన్ తయారు చేయాలని అమికస్ క్యూరీకి నిర్దేశించింది. మహారాష్ట్రలో చెట్ల నరికివేతపై దాఖలైన పిటిషన్‌పై ఇప్పటికీ విచారణ జరుగుతోందని స్పష్టం చేశారు. అదే సమయంలో ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా విద్యార్థులు పెద్దఎత్తున నిరసన తెలుపుతున్నారని విద్యార్థుల తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది గోపాల్ శంకర నారాయణ్ ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలోనే, తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు కంచ గచ్చిబౌలిలో ఎటువంటి కార్యకలాపాలు చేపట్టకూడదని ధర్మాసనం ఆదేశించింది. "కంచ గచ్చిబౌలి ప్రాంతాన్ని సీఎస్ సందర్శించాలి. ఈనెల 16లోపు అఫిడవిట్ దాఖలు చేయాలి. అమికస్ క్యూరీ లేవనెత్తిన ఐదు ప్రశ్నలకు సమాధానం చెప్పాలి. అటవీ భూమిగా భావిస్తున్న కంచ గచ్చిబౌలిలో చెట్లను తొలగించి అభివృద్ధి కార్యకలాపాలు అంత హడావుడిగా చేపట్టాల్సిన అవసరమేంటి?, దీనికోసం రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణ మదింపు ధ్రువీకరణ నివేదిక తీసుకుందా?, చెట్ల నరికివేత కోసం అటవీ అధికారుల నుంచి అవసరమైన అనుమతులు పొందారా? స్థానిక చట్టాలను అమలు చేశారా!? మార్చి 15న అటవీ భూమి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీలో అటవీ, పర్యావరణ వ్యవహారాల్లో నిపుణులు కాని అధికారులను నియమించాల్సిన అవసరమేంటి? వారికి అడవుల గురించి ఉన్న అనుభవమేంటి?, అక్కడ నరికిన చెట్లతో, వచ్చిన కలపను ఏం చేస్తోంది? అనే ప్రశ్నలకు సమాధానాలతో కూడిన సమగ్ర నివేదిక సమర్పించాలి" అని సీఎసకు ఆదేశాలు జారీ చేసింది.

## రేషన్ కార్డుదారులకు

# శుభవార్త చెప్పిన ప్రభుత్వం



**హైదరాబాద్ -నవభూమి ప్రతినిధి, ఏప్రిల్ 4:** రేషన్ కార్డుదారులకు కేంద్రం గుడ్ న్యూస్ చెప్పింది. రేషన్ కార్డుదారుల కోసం ప్రక్రియ గడువును మళ్లీ పొడిగించింది. ఈ ఏడాది ఏప్రిల్ 30వ తేదీ వరకు దీనిని పొడిగించినట్లు ప్రకటించింది. అసలు అయితే మార్చి 31వ తేదీ వరకు ఈ గడువు విధించిన సంగతి తెలిసిందే. జాతీయ ఆహార భద్రతా చట్టం కింద లబ్ధిదారులకు సబ్సిడీ పంపిణీలో పారదర్శకతను నిర్ధారించడం.. అలాగే అర్హత లేని వ్యక్తుల దుర్వినియోగాన్ని నివారించడం కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ పొడిగింపు వల్ల ఇప్పటి వరకు పూర్తి చేయని రేషన్ కార్డుదారులు ఏప్రిల్ 30 వరకు ఈ ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చునని సూచించింది. అధికారులు సైతం ఈ అవకాశాన్ని వినియో గించుకోవాలని సూచించింది. ఎందుకంటే మరోసారి గడువు పొడిగించే అవకాశం ఉండక పోవచ్చని వివరిస్తున్నారు. %వ-ఖ్జ% పూర్తి చేయని వారి రేషన్ కార్డులు రద్దు కావచ్చునని స్పష్టం చేస్తుంది. దీని వల్ల ఉచిత రేషన్ సౌకర్యం కోల్పోయే ప్రమాదం ఉందని పేర్కొంది. ఈ విషయంలో అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం గత కొన్ని నెలలుగా ప్రచారం నిర్వహిస్తోంది. %వ-ఖ్జ% ప్రక్రియను సులభంగా పూర్తి చేయడానికి రేషన్ షాపులు, ఆధార్ కేంద్రాలు లేదా ఆన్‌లైన్ పోర్టల్‌లను సంప్రదించవచ్చునని కేంద్రం స్పష్టమైన వివరణ ఇచ్చింది. మరోవైపు తెలంగాణ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. అందుకు గడువు సైతం విధించింది. ఈ గడువు పూర్తయిన వెంటనే.. ప్రభుత్వ సిబ్బంది విచారణ చేపట్టి.. అర్హులైన వారికి రేషన్ కార్డులు మంజురు చేయనున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పదేళ్ల పాటు ఒక్క రేషన్ కార్డు సైతం మంజూరు చేయలేదంటూ ఇప్పటికే అధికార కాంగ్రెస్ పార్టీ నేతలు ఆరోపణలు గుప్పిస్తున్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన అందరికీ తెల్ల రేషన్ కార్డు మంజూరు చేస్తామని ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన హామీ ఇచ్చిన విషయం విధితమే.

## కేటీఆర్ వ్యాఖ్యలపై సర్కార్

# సీరియస్

## చర్యలకు రంగం సిద్ధం



**హైదరాబాద్ -నవభూమి ప్రతినిధి, ఏప్రిల్ 4:** తెలంగాణ ప్రభుత్వ భూములు ఎవ్వరూ కొనొద్దంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ సర్కార్ సీరియస్ అయ్యింది. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం వద్ద కొనుగోలు చేసిన భూములను తిరిగి తీసుకుంటామని కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపాయి. కేటీఆర్ వ్యాఖ్యలపై రేవంత్ సర్కార్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ మేరకు గత బీఆర్ఎస్ సర్కార్?లో అమ్మిన ప్రభుత్వ భూముల వివరాలను ఆరా తీస్తోంది. ఎన్ని ఎకరాలను అమ్మారు?, ఎంత నగదు సేకరించారనే లెక్కలు తీస్తోంది. ఆ భూముల్లో నరికిన చెట్లు, నిబంధనల ఉల్లంఘన వంటి వివరాలను అధికారులు సేకరిస్తున్నారు. అలాగే బీఆర్ఎస్ ప్రభుత్వం వద్ద భూములు కొనుగోలు చేసిన వారికి నోటీసులు సైతం ఇచ్చే విషయాన్ని పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. కంచ గచ్చిబౌలి భూములకు టైటిల్ ఇచ్చే విషయంపైనా పునరాలోచనలో పడినట్లు సమాచారం. అలాగే ఆ భూముల్లో ఎకో పార్క్, వన్యప్రాణుల సంరక్షణ కేంద్రం ఏర్పాటు చేసే యోచనలో రేవంత్ రెడ్డి సర్కార్ ఉన్నట్లు తెలుస్తోంది. వన్యప్రాణులున్న భూముల్లో నిర్మాణాలు చేపట్టవద్దని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పర్యావరణవేత్తలు, విద్యార్థులు కోరుతున్నారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీని ఫోర్త్ సిటీకి తరలించాలని ప్రభుత్వం భావిస్తోంది. అనంతరం ఆ ప్రదేశంలో వన్యప్రాణి సంరక్షణ కేంద్రం, ఎకో పార్క్ నిర్మాణం దిశగా ప్రభుత్వవర్గాలు చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది.

# జీవీ షాపింగ్ మాల్ ప్రారంభోత్సం




**వికారాబాద్ జిల్లా ఏప్రిల్ 4 (నవభూమి)ప్రతినిధి-** వికారాబాద్ పట్టణంలో నూతనంగా నిర్మించబడిన జీవీ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, సినీ తార అనసూయ రావడం జరిగింది. అదేవిధంగా ఆటపాటలతో షాపింగ్ మాల్ ప్రారంభోత్సవం జరిపారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ వికారాబాద్ పట్టణంలో అతి పెద్దదైన జీవీ షాపింగ్ మాల్ నిర్మించడం వికారాబాద్ పట్టణ ప్రజలకు గ్రామాల నుంచి వచ్చే ప్రజలకు ఈ షాపింగ్ మాల్ ఎంతో స్పూర్తిదాయకమన్నారు. ఇంత పెద్ద షాపింగ్ మాల్ వికారాబాద్ పట్టణంలో నిర్మించడం ఇదే మొదటిసారి అన్నారు. వికారాబాద్ పట్టణంలో పెద్ద షాపింగ్ మాల్ లేకపోవడం వల్ల హైదరాబాద్ కు వెళ్లి పెళ్లి బట్టలు తెచ్చుకునేవారు అన్నారు. ఇప్పుడు అలాంటి అవసరం లేకుండా మన వికారాబాద్ లోనే కొనుక్కోవచ్చు అన్నారు. ఇలాంటి పెద్ద షాపింగ్ మాల్ నిర్వహించడం వలన మన వికారాబాద్ లో జీవన ఉపాధి దొరుకుతుంది అన్నారు. ఎంతోమంది హైదరాబాద్ కు వెళ్లి షాపింగ్ మాల్ లలో పనిచేస్తున్నారు అన్నారు. అలాంటి అవసరం లేకుండా ఇలాంటి షాపింగ్ మాల్ మన వికారాబాద్ లో ఉంటే కొంతవరకు జాబ్స్ చేసుకునే అవకాశలు ఉందన్నారు. కావున మన వికారాబాద్ పట్టణ ప్రజలు కూడా ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి పెద్ద ఎత్తున కస్టమర్లు రావడం జరిగింది. షాపింగ్ మాల్ యజమాన్యం పేద ప్రజల శ్రేయస్సు కోసం 9 రూపాయలకు ఒక చీర ఆఫర్ పెట్టడం జరిగింది. అదేవిధంగా కస్టమర్లకు 999 త్రీ షర్ట్స్ మరియు 999 కు 2 పాయింట్స్ ఆఫర్ పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి వికారాబాద్ పట్టణ షాపుల యజమానులు వికారాబాద్ పట్టణ ప్రజలు అదేవిధంగా గ్రామాల నుంచి వచ్చిన కస్టమర్లు పెద్ద ఎత్తున పాల్గొని జీవీ షాపింగ్ మహల్ ప్రారంభించడం జరిగింది.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం



**మొమిన్ పేట్ ఏప్రిల్ 4 (నవభూమి)ప్రతినిధి-**తెలంగాణ రాష్ట్ర శాసన సభపతి వికారాబాద్ శాసన సభ్యులు ప్రసాద్ కుమార్ సార్ గారి ఆదేశాల మేరకు ఈరోజు చిట్టెంపల్లి గ్రామం లో ఈ రోజు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమన్ని ప్రారంభించిన మొమిన్ పేట్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సుభాష్ అన్న గారులి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రవీందర్ రామ్ ఎస్.టి సెల్ అధ్యక్షులు రాజు నాయక్ సర్దార్ రాజెందర్ పాండు శ్రీను కరితిక్ రవి లక్ష్మన్ తదితరులు పాల్గొనడం జరిగింది

# ఒరిగిన స్తంభాలతో భయం భయం

**కొత్తగూడెం ఏప్రిల్ 4 నవభూమి ప్రతినిధి:** లక్ష్మీదేవి పల్లి మండలం బోరింగ్ తండా వద్ద కరెంటు తీగలు చాలా ప్రమాదకర స్థితిలో కిందికి వేలాడుతున్నాయి. విద్యుత్ అధికారులకు ఎన్నిసార్లు తెలియజేసిన సరేలే, చేద్దాంలే.. అంటూ నిర్లక్ష్య వైఖరి చూపిస్తున్నారని ఆ ప్రాంత ప్రజలు వాపోతున్నారు. ఇదే తరహాలో గత ఏడాది బిల్లుడు తండా గ్రామమందు విద్యుత్ తీగ తెగిపడి శ్రీను అనే యువకుడు మృతి చెందాడని విద్యుత్ అధికారులు చోద్యం చూస్తూ మనుషుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని వాపోతున్నారు. ఇకనైనా మేల్కొని విద్యుత్తు తీగలు కానీ ఒరిగిన స్తంభంలో కానీ వెంటనే సరిచేసి తెగిన తీగలు స్థానంలో క్రొత్త తీగలను అమర్చి ఒరిగిన స్తంభాలను తీసి కొత్త స్తంభాలు వేసి ప్రాణాపాయ స్థితి నుండి కాపాడాలని కోరుతున్నారు

# సన్నబియ్యం పంపిణీ చారిత్రాత్మకం

- జిల్లాలో 11,457 రేషన్ షాపుల ద్వారా 5లక్షల 58 వేల తెల్లరేషన్ కార్డు దారులకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా 33480 మెట్రిక్ టన్నుల సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్నాం
- కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ పామేనా భీం భరత్





**చేవెళ్ల, ఏప్రిల్ 04 నవభూమి :** భారతదేశంలో మొట్టమొదటిసారిగా రేషన్ కార్డు దారులకు ఉచితంగా సన్న బియ్యం సరఫరా చేయడం చారిత్రాత్మక నిర్ణయమని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ పామేనా భీమ్ భరత్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆయన మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి, షాబాద్ మండల పరిధిలోని కేశగూడ గ్రామంలో తెల్ల రేషన్ కార్డుదారులకు సన్నబియ్యాన్ని పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా భీమ్ భరత్ మాట్లాడుతూ %౯% జిల్లాలో 11,457 రేషన్ షాపుల ద్వారా 5లక్షల 58 వేల తెల్లరేషన్ కార్డు దారులకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా 33480 మెట్రిక్ టన్నుల సన్నబియ్యంను ప్రభుత్వం రేషన్ కార్డుదారులకు పంపిణీ చేస్తున్నామన్నారు. దీని ద్వారా 5లక్షల 58 వేల మంది సభ్యులకు సన్నబియ్యం పంపిణీ ద్వారా లబ్ధి చేకూరుతుందన్నారు. ఆహార భద్రత కార్డులోని ప్రతి ఒక్క కుటుంబ సభ్యులకి 6 కిలోల చొప్పున సన్నబియ్యంను పంపిణీ చేస్తున్నమన్నారు. అలాగే, అంత్యోదయ కార్డు ఒక్కటికి 35 కిలోలు, అన్నపూర్ణ కార్డు ఒక్కంటికి 10 కిలోలు చొప్పున ఉచితంగా సన్నబియ్యం ను పంపిణీ చేయడం జరుగుతుందని చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ పామేనా భీమ్ భరత్ సందర్భంగా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలి

- ఆపరేషన్ కగార్ భారత రాజ్యాంగ స్పూర్తికి విరుద్ధం
- చత్తీస్‌గఢ్‌లో ఆదివాసి జాతి హననాన్ని ఆపాలి
- బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలి
- జల్ జంగిల్ జమీన్ కోసం పోరాడుతున్న అడవి బిడ్డలను కాపాడుకుందాం
- 8న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరిగే ప్రజా ధర్నాలో అన్ని శక్తులు పాల్గొనాలి
- సీపీఐ ( ఎంఎల్ ) న్యూడెమోక్రసీ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు వై. మహేందర్




**చేవెళ్ల, ఏప్రిల్ 04 నవభూమి :** ఛత్తీస్ ఘడ్ లో ఆదివాసి జాతి అననాన్ని ఆపాలని, ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలని ఈ నెల 8న ఉదయం 11 గంటలకు హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ దగ్గర ధర్నా చౌక్ లో నిర్వహించబోయే ప్రజా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శుక్రవారం చేవెళ్ల మండల కేంద్రంలో సిపిఐ ( ఎంఎల్ ) న్యూడెమోక్రసీ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు వై. మహేందర్ ఆధ్వర్యంలో ప్రజా ధర్నా కార్యక్రమం పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ ( ఎంఎల్ ) న్యూడెమోక్రసీ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు వై. మహేందర్ మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ పేరిట ఆదివాసి జాతి హననానికి బిజెపికి చెందిన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎడతెగని విధంగా హత్యాకాండ కు తెగబడుతున్నాయని మండిపడ్డారు. ఛత్తీస్ ఘడ్ రాష్ట్రంలో వందలాది మందిని ఎన్కౌంటర్ పేరిట హత్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఈ హత్యకాండను ప్రత్యేకించి ఆదివాసి జాతిని స్వదేశీ, విదేశీ కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కోసం హతమారుస్తున్న విధానాన్ని దేశంలోని రాజకీయ పార్టీలు ప్రజాసంఘాలు, మేధావులు, ఆలోచనపరులు తీవ్రంగా వ్యతిరేకించి ఖండించాలని పిలుపునిచ్చారు. దేశంలో ఇప్పటికే ప్రభుత్వ రంగ సంస్థలను కర్పొరేట్ కు కట్టబెట్టారని, నేడు అడవి సంపదను అదానికి అప్పగించడానికి 2026 మార్చి నాటికి అడవుల నుండీ ఆదివాసులను గెంటివేయడానికి ఆఫరేషన్ కగార్ ను తీసుకొచ్చిందని విమర్శించారు. ఈ ప్రయత్నాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఆదివాసి ప్రజానీకం జల్, జంగిల్, జమీన్ ఇజ్జత్ హమారా హై అంటూ అడవిని, అడవిలోని సహజ సంపదలను రక్షించుకునేందుకు సాగిస్తున్న ఆదివాసీల విరోచిత పోరాటంపై క్రూర మరణకాండను అన్ని వర్గాల ప్రజలు వ్యతిరేకించాలని కోరారు . ఆపరేషన్ కగార్ భారత రాజ్యాంగ స్పూర్తికి విరుద్ధంగా తీసుకువచ్చారని వెంటనే ఉపసంహరించుకొని, అడవులను కాపాడాలని డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు అడవులను, అటవీ సంపదను కట్టబెట్టే ఒప్పందాలనేటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆపరేషన్ కగార్ కు వ్యతిరేకంగా తెలంగాణ శాసనసభలో తీర్మానం చేసి ఆదివాసి జాతి రక్షణ కోసం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నిలబడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్, ఏఐకేఎంఎస్ చేవెళ్ల డివిజన్ నాయకులు కొజ్జంకి జైపాల్, సిపిఐ ( ఎంఎల్ ) న్యూడెమోక్రసీ నాయకులు న్యాలట అశోక్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## మండల రేషన్ డీలర్ల అధ్యక్షుడు బసవరాజు గౌడ్

# దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



**వీపనగండ్ల, ఏప్రిల్ 5 నవభూమి-** వీపనగండ్ల మండల రేషన్ డీలర్ల అధ్యక్షుడు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బసవరాజు గౌడ్ దంపతులు 34 సంవత్సరాలు వివాహ మహోత్సవ కార్యక్రమం నిర్వహించుకున్నారు.
ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి, భరత్ రెడ్డి, కావలి మహేష్, వెంకట్ రెడ్డి, గోపి, చంటి,రాజు తదితరులు హాజరై పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు

# తెలంగాణ రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి సన్న బియ్యం పంపిణీ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు సుభాష్

**మోమిన్ పెట్ (నవభూమి ప్రతినిధి)-** తెలంగాణ రాష్ట్ర శాసన సభపతి వికారాబాద్ శాసన సభ్యులు ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు ఈరోజు చిట్టెంపల్లి గ్రామం లో ఈ రోజు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కల లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రతినిరుపేద కుటుంబాలకు సన్న బియ్యం అందించడమే లక్ష్యమని పేర్కొన్నారు. మొమిన్ పేట్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సుభాష్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రవీందర్ రామ్ ఎస్.టి సెల్ అధ్యక్షులు రాజు నాయక్ సర్దార్ రాజెందర్ పాండు శ్రీను కరితిక్ రవి లక్ష్మన్ తదితరులు పాల్గొనడం జరిగింది

# పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లేపల్లి మొగులయ్య గౌడ్



**పరిగి,ఏప్రిల్ 4 (నవభూమి)-** పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లెపల్లి మొగ్గయ్య గౌడ్ శు క్రవారం పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మొదలయ్య గౌడ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ప్రజల అభిప్రాయాలను నిబద్ధతతో గౌరవిస్తూ నియోజకవర్గానికి ఎన్నో సేవలు చేస్తున్నారని అయన పేర్కొన్నారు. ఎమ్మెల్యే టీ. రామ్మోహన్ రెడ్డి నాయకత్వంలో పరిగి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో విజయవంతంగా పూర్తి చేసారని పరిగి మరింత అభివృద్ధి చెందాలంటే ఈ ప్రాంతం వెనుకబడి ఉంది కనుక నియోజకవర్గానికి మంత్రి పదవి ఇవ్వాలని మొగులయ్య గౌడ్ తెలిపారు

# వీపనగండ్ల మండల కేంద్రంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ చేసిన, కాంగ్రెస్ పార్టీ నాయకులు



**వీపనగండ్ల ఏప్రిల్ 5 నవభూమి-** వీపనగండ్ల మండల కేంద్రానికి చెందిన పలువురి కుటుంబాలకు సీఎం సహాయనిధి చెక్కులు అందించారు. ఆరోగ్య వైద్య ఖర్చుల కోసం పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో వరం లాంటిదని గ్రామ కాంగ్రెస్ నాయకులు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు ఇస్తూ ముందుకు ముందుకు సాగుతుందని అన్నారు. అలాగే రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో గ్రామంలో శివ శంకర శెట్టి కి.15000 వేలు రూపాయలు. గడ్డమీది ఇందిరా భర్త గడ్డమీది మదిలేటి 20.000 వేలు చెక్కులు కాంగ్రెస్ నాయకులు చెక్కులు అందించారు. బాధిత కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్ రవీందర్ రెడ్డి, డీలర్ బసవరాజు, సంగం వెంకటయ్య, మునిగొండ గోపి, భరత్ కుమార్ రెడ్డి, కావలి మహేష్, బాలపిర్, పెబ్బేటి మహేష్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పానుగల్ మండల కేంద్రంలో సన్న బియ్యం పథకం ప్రారంభం

■ కళ్యాణ లక్ష్మి చెక్కులు నాయకులతో కలిసి, పంపిణీ చేసిన మంత్రి జూపల్లి

**వీపనగండ్ల ఏప్రిల్ 5 (నవభూమి ప్రతినిధి)-** రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పేరుతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఈడబ్ల్యూఎస్ కార్పొరేషన్ల ద్వారా పథకం అమలు చేయడం జరుగుతుందన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తెచ్చిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ఆబ్కారీ పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శుక్రవారం కొల్లాపూర్ నియోజకవర్గం లోని పానుగల్ మండలంలో రైతు వేదికలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మండలంలోని అర్హులైన 40 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, ఒక షాది ముబారక్ చెక్కులను మంత్రి చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,,, రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద కుటుంబాల కోసం సన్నబియం పథకాన్ని తీసుకొచ్చానన్నారు. అలాగే నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పేరుతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఈడబ్ల్యూఎస్ కార్పొరేషన్ల ద్వారా పథకం అమలు చేయడం జరుగుతుందన్నారు. ఆయా వర్గాల జనాభా ప్రాతిపదికన జిల్లాలు, మున్సిపాలిటీలు, మండలాలకు యూనిట్లు కేటాయిస్తారనీ రూ.50 వేల వరకు ఖర్చయ్యే యూనిట్లకు ప్రభుత్వం వంద శాతం సబ్సిడీ ఇస్తుందన్నారు.

రూ.50వేల నుంచి రూ.లక్ష వ్యయంతో కూడిన ప్రాజెక్టులకు 90 శాతం సబ్సిడీ 10 శాతం బ్యాంకు రుణం ఉంటుందనీ, రెండు లక్షల వరకు 80 శాతం, 4 లక్షల వరకు ఉన్న యూనిట్లకు 70 శాతం సబ్సిడీ ఇచ్చి మిగిలిన 30 శాతం బ్యాంకు రుణాల ద్వారా గ్రౌండింగ్ చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటవ తేదీన జీతాలు ఇవ్వడం, ఇచ్చిన గ్యారంటీలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకాన్ని ఎస్సీ, ఎస్టీ, బి.సి. మైనారిటీస్, ఈ డబ్ల్యూ ఎస్ నిరుద్యోగులు సకాలంలో దరఖాస్తు చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సుబ్రమణ్యం, తహసిల్దార్ సత్యనారాయణ రెడ్డి, ఎంపీడీఓ గోవింద రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవర్ధన్ సాగర్, ఇతర ప్రజా ప్రతినిధులు లబ్ధిదారులు పాల్గొన్నారు










# సన్న బియ్యం పథకం పేదల పాలిట ఒక వరం లాంటిది

■ దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి

**పరిగి,ఏప్రిల్ 4 (నవభూమి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలి విజయకుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు దోమ మండల పరిధిలోని మల్లేపల్లి గ్రామంలో దోమ మండల పిఎసిఎస్ చైర్మన్ యాదవ రెడ్డి తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు సన్న బియ్యం ఇవ్వడం ఒక వరం లాంటిదని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని పేదలకు ఇస్తున్న సన్నబియ్యాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల పక్షపాత ప్రభుత్వమని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అన్నింటిని నెరవేరుస్తూ అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు



శాంత కుమార్, ప్రభాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాఘవేందర్ రెడ్డి, అంతిరెడ్డి, రాములు నాయక్, రమేష్ గౌడ్,మల్లెపల్లి కాంగ్రెస్ నాయకులు చిన్న కిష్టయ్య, నరసింహులు,మొగులయ్య గౌడ్, రమేష్ నాయక్, శీను,తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు వరం

**కూకట్‌పల్లి, ఏప్రిల్ 04, (నవభూమి ప్రతినిధి) :** ముఖ్యమంత్రి సహయ నిధి నిరుపేదలకు వరమని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గంలోని లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మొత్తం రూ.1,03,250 మంజూరయ్యాయి. అట్టి చెక్కులను శుక్రవారం మూసాపేట్ కు చెందిన నరసింహ చారి కి రూ.60,000 చెక్కు, బాలానగర్ కు చెందిన బీరగోని సరోజ కి రూ.39,000 చెక్కు, అల్లాపూర్ కు చెందిన రైనీ భూలక్ష్మి కి రూ.42,500 చెక్కు రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరయ్యాయి. ఈ చెక్కులను బాలానగర్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బండి రమేష్ లబ్ధిదారులకు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకుంటున్న సంక్షేమ చర్యలు మరెంతో మందికి ఆదరణగా నిలుస్తున్నాయని తెలిపారు. లబ్ధిదారులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, బండి రమేష్ కి ధన్యవాదాలు తెలియజేస్తూ, తమ సమస్యలు పరిష్కారానికి అందించిన మద్దతును ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగిరెడ్డి, తూము వేణు, పుష్పరెడ్డి, లక్ష్మయ్య, దండగుల యాదగిరి, రాఘవేందర్, కుక్కల రమేష్, యుగేందర్, మధు గౌడ్, మేకల రమేష్, మల్లికార్జున్ యాదవ్, మస్తాన్ రెడ్డి, అయాజ్, ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



**పరిగి,ఏప్రిల్ 4 (నవ భూమి)** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్న బియ్యం పథకాన్ని దోమ మండల పరిధిలో ని మల్లేపల్లి గ్రామంలో ఎమ్మెల్యే సహకారం తో స్థానిక నాయకులతో కలిసి రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలి విజయ కుమార్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ యాదవ రెడ్డి,పరిగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాఘువేందర్ రెడ్డి, మొగులయ్య గౌడ్ చేతుల మీదగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సన్న బియ్యం పథకం నిరుపేదల ఆత్మ గౌరవ పథకమని,చరిత్రలో నిలిచిపోయే పథకమని అన్నారు.ఈ కార్యక్రమంలో డి సి సి ఉపాధ్యక్షులు రాములు నాయక్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాఘువేందర్ రెడ్డి, మొగలయ్య గౌడ్,రాకొండా అంతిరెడ్డి మాజీ సర్పంచ్ చెన్న కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు

## నెంబర్ ప్లేట్లు లేని వాహనాలు నడిపితే చర్యలు తప్పవు: దోమ మండల ఎస్ఐ నాగేందర్



**పరిగి,ఏప్రిల్ 4 (నవభూమి)** నంబరు ప్లేట్లు లేని వాహనాలు నడిపితే చటపరమైన చర్యలు తప్పవని దోమ మండల ఎస్ఐ నాగేందర్ పేర్కొన్నారు.దోమ మండల పరిధిలోని బాస్ప ల్లి ప్రధాన చౌరస్తాలో శుక్రవారం ఎస్ ఐ నాగేందర్ వాహనాలను తనిఖీలు నిర్వహించి ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనాలకు సంబంధించి లైసెన్స్ ఆర్ సి కలిగి ఉండాలని వాహనదారులకు సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెంబర్ ప్లేట్లు లేని వాహనాలు నడుపుతే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఎస్ ఐ నాగేందర్ వాహన దారులకు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది నర్సిములు, తదితరులు పాల్గొన్నారు.

## మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

**రామకృష్ణాపూర్-నవభూమి** పార్లమెంటులో వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ఆమోదం పొందడంతో శుక్రవారం భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు ఠాగూర్ ధన్ సింగ్ ఆధ్వర్యంలో ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.అనంతరం బిజెపి పట్టణ అధ్యక్షులు ఠాగూర్ ధన్ సింగ్ మాట్లాడుతూ దశాబ్దాలుగా వక్ఫ్ వ్యవస్థలో పారదర్శకత లోపించిందని అన్నారు.ముస్లిం మహిళలు పేదల పై తీవ్ర ప్రభావం చూపిందన్నారు. ఇకపై ఈ పరిస్థితి మారుతుందని స్పష్టం చేశారు.భారత్ లో ప్రస్తుతం మొత్తం 39 లక్షల ఎకరాల భూమిలో, 21 లక్షల ఎకరాల భూమి 2013 సం" తర్వాత పెరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్మూల్ల పోషం,మాజీ పట్టణ అధ్యక్షులు వేముల అశోక్, సీనియర్ నాయకులు బంగారు వేణుగోపాల్,బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి కట్ట ఈశ్వరచారి, బిజెపి మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు వేముల సరస్వతి,బిజెపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు



## రాజీవ్ యువశక్తి పథకానికి దరఖాస్తు చేసుకోండి

### ఏప్రిల్ 14 వరకు పొడిగింపు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోదల బీరయ్య యాదవ్,,



**వీపనగండ్ల, ఏప్రిల్ 5 నవభూమి-** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలలో ఆర్థికంగా వెనకబడిన యువకులను ఆర్థికంగా బలపరచడానికి ప్రవేశపెట్టిన రాజీవ్ యువశక్తి పథకం కోసం అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోదల బీరయ్య యాదవ్ తెలిపారు. రాజీవ్ యువశక్తి పథకం దరఖాస్తు చేసుకోవడానికి ఏప్రిల్ 14వ తేదీ వరకు ప్రభుత్వం పొడిగించినట్లు తెలిపారు. ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి కులం, ఆదాయం, దరఖాస్తు ఫారం, ఆధార్ కార్డు, సర్టిఫికెట్లు జిరాక్స్ పొందుపరచాలని అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,,, గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీసిన ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం యువకుల కోసం ఈ పథకాన్ని అమలు చేస్తుందని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని యువతి, యువకులకు సలహా ఇచ్చారు

## మహబూబాబాద్‌లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు: ట్రాఫిక్ ఎస్ఐ నేతృత్వంలో వాహన తనిఖీలు





**మహబూబాబాద్ టౌన్ ఏప్రిల్ 04, నవభూమి ప్రతినిధి:** మహబూబాబాద్ పట్టణంలోని మదర్ థెరిసా సెంటర్ వద్ద శుక్రవారం ట్రాఫిక్ విభాగం ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్, వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలు జిల్లా ఎస్పీ ఆదేశానుసారం ట్రాఫిక్ ఎస్ఐ డి. నాగేశ్వరరావు నేతృత్వంలో చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ డి. నాగేశ్వరరావు మాట్లాడుతూ, జిల్లా ఎస్పీ ఆదేశాలతో ప్రమాదాలు నివారించేందుకు, ప్రజలలో ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన కల్పించేందుకు ఈ తనిఖీలు నిర్వహించామ ని పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారు ప్రమాదాలకు కారణమవుతున్న నేపథ్యంలో బ్రీత్ అనలైజర్ ద్వారా పరీక్షలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో అనుమానాస్పదంగా కనిపించిన వాహనాలను ఆపి డాక్యుమెంట్లు, డ్రైవింగ్ లైసెన్సులు, హెల్మెట్ల వినియోగం వంటి అంశాలపై సోదాలు నిర్వహించారు.. ఈ తనిఖీలపై ప్రజల నుంచి సానుకూల స్పందన లభించింది. పౌరుల సహకారంతో తనిఖీలు విజయవంతంగా నిర్వహించగలిగామని ఎస్ఐ తెలిపారు. ఇలాంటి తనిఖీలు పౌరుల భద్రతకు ఎంతో అవసరమని, ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, బాధ్యతగా ప్రవర్తించాలని ప్రజలకు ఎస్ఐ సూచించారు

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన ఎంపీడీవో శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు గోపి నాయక్



**వీపనగండ్ల ఏప్రిల్ 5 నవభూమి-** వీపనగండ్ల మండల ప్రజా అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు నాగర్ల బండ తండా కు చెందిన శారదకు 24500 /- రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,,, వారు కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకోవడానికి ఆర్థికంగా ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ అందజేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు, హనుమంతు, వెంకటయ్య, భాస్కర్, ఇస్లావత్ సీతారాం, పాండు నాయక్, బద్య తదితరులు పాల్గొన్నారు. చెక్కును అందుకున్న శారద కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు

## వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన





**రామకృష్ణాపూర్-నవభూమి** వాహనదారులు తప్పనిసరి ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని శుక్రవారం పట్టణంలోని స్థానిక క్యాతనపల్లి ప్లై ఓవర్ బ్రిడ్జి సమీపంలో పట్టణ ఎస్ఐ జి రాజశేఖర్ అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్ఐ రాజశేఖర్ మాట్లాడుతూ నేషనల్ హైవే రోడ్ల మీదుగా రామకృష్ణాపూర్ మీదుగా అలాగే గోదావరిఖని, మంచిర్యాల బెల్లంపల్లి వైపునకు వెళ్లేటువంటి రోడ్డు నిత్యం వాహనాలతో రద్దీగా ఉంటుందని, ప్రతి వాహనదారుడు జాగ్రత్తగా తమ వాహనాన్ని నడపాలని సూచించారు.ద్విచక్ర వాహనాదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, త్రిబుల్ రైడింగ్,చారవాణిలో మాట్లాడుతూ వాహనాలు నడపవద్దనీ సూచించారు. అలాగే మద్యం సేవించి వాహనదారులు వాహనాలను నడపకూడదని దానివల్ల అదుపుతప్పి యాక్సిడెంట్లు అయి ప్రమాదాల భారినపడి తమ విలువైన ప్రాణాలు కోల్పోతారని తెలిపారు.అలాగే కారు నడిపే వ్యక్తులు సీట్ బెల్ట్ ధరించి ట్రాఫిక్ సిగ్నల్స్ ను పాటించాలని తెలిపారు.అనంతరం అవగాహనా కార్యక్రమంలో భాగంగా హెల్మెట్ ను ధరించి వాహనాలను జాగ్రత్తగా నడుపుతున్న కొందరు వాహనదారులకు ఎస్ఐ గులాబీ పువ్వులు ఇచ్చి అభినందించారు.ఈ కార్యక్రమంలో పట్టణ రెండవ ఎస్సై లలిత, హెడ్ కానిస్టేబుళ్లు, సిబ్బంది పాల్గొన్నారు

## మాజీ విలేకరి కుటుంబానికి ఆర్థిక సహాయం

**గార్ల, నవభూమి, ఏప్రిల్ 4:** గార్ల మాజీ సీనియర్ విలేకరి షేక్ యాకుబ్ మియా ఇటీవల గుండె పోటు తో మృతి చెందగా ఆయన కుటుంబానికి పలు స్వచ్ఛంద సంస్థలు, పలు రాజకీయ పక్షాల నాయకులు శుక్రవారం ఆర్థిక సహాయం అందించారు.